# పత్రికా ప్రకటన

తేది.01.10.2017.

## సూర్యారావు పేట, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు నిందితుల అరెస్టు

## వారి వద్దనుండి రూ.10 వేలు నగదు స్వాధీనం

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.01.10.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, దుర్గాఘాట్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఈ ఆరుగురు నిందితులు సూర్యారావు పేట, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ల పరిధిలో, దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించి వారి వద్ద నుండి రూ.10 వేలు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>నిందితులు:</u>**

**1) గుంటూరు జిల్లాకు చెందిన వడ్డె కుమార్ (37), హోటల్‌లో పనిచేస్తాడు.**
**2) గుంటూరు జిల్లాకు చెందిన బావు పాటి షేక్ అక్బర్ బాష (36), హోటల్‌లో పనిచేస్తాడు.**
**3) గుంటూరు జిల్లాకు చెందిన కోట జాను ప్రసాద్ (45), హోటల్‌లో పనిచేస్తాడు.**
**4) గుంటూరు, లాలపేటకు చెందిన కోలి శెట్టి సుమన్ శెట్టి (28) హోటల్‌లో పనిచేస్తాడు.**
**5) గుంటూరు, చిలకలూరిపేటకు చెందిన జూపల్లి రాంబాబు (34), హోటల్‌లో పనిచేస్తాడు.**
**6) గుంటూరు, అరండల్‌పేటకు చెందిన మాతోలు దాసురావు (33) వంట పనిచేస్తాడు.**

విచారణలో ఈ ఆరుగురు నిందితులు హోటల్‌లోను మరియు కూలి పనులుచేస్తూ రాత్రిసమయంలో తీరుగుతూ మందు త్రాగి పడిపోయిన వారి జేబుల్లో నగదును దొంగలిస్తూ అలా చిన్న చిన్న దొగతనాలు చేస్తూ వారికి వున్నటు వుంటి చెడు వ్యసనాలను తీర్చుకొనుటకు వారు సంపాదించిన సంపాదన సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని, మే నెలలో సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పున్నమి తోటలో గల అమెరికన్ హాస్పటల్ వద్ద గల విజటర్స్ కుర్చునే చోట కుర్చీలో పెట్టినటువంటి ఒక మహిళ కవరును వీరు ఆరుగురు కలసి పదకం ప్రకారం బ్లేడుతో కవరును కట్‌చేసి పరుసును దొంగిలించగా దానిలోని రూ.9,500 నగదు ఉన్నట్లు వెల్లడి అయినది.

అదే విదంగా జూన్ నెలలో సాయంత్రం 5 గంటల సమయంలో కృష్ణలంక, సత్యంగారి హోటల్ దగ్గర పెట్టి నటువంటి మోటారు సైకిల్ ట్యాక్ కవరులో పోట్టిన పుస్తాకాలు, కాగితాలు మరియు డబ్బులు కలిగిన కవరును ఈ ఆరుగురు కలసి దొంగిలించగా దానిలో రూ.10,000 నగదు ఉన్నట్లు వెడి అయినది.

ఈ క్రమంలో ది.01.10.2017వ తేది విజయవాడ, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, దుర్గాఘాట్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఆరుగురు వ్యక్తులను అరెస్టుచేసి వారి వద్ద నుండి రూ.10 వేలు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --